మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 180
పేజీలు : 3

ఆదివారం
25.01.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి




# మహిళా కదిలిరా..

## 'ఐద్వా' ప్రదర్శన బహిరంగ సభ







## హాజరవుతున్న అగ్రనేతలు

**టి మీడియా, జనవరి 24, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్రంలో దాదాపు 50 వేల కుటుంబాలను స్వయంగా కలిసి, జాతీయ మహాసభ నిర్వహణ ప్రాధాన్యతను వారికి వివరించారు. మహాసభ జరిగే ఆర్టీసి కల్యాణ మండపం, ఆర్టీసి క్రాస్రోడ్స్, సికింద్రాబాద్, చర్లపల్లి, హైదరాబాద్ రైల్వే స్టేషన్లు, జూబ్లీహిల్స్, ఇమ్లీబన్, ఉప్పల్ బస్టాండ్లు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం పరిసరాలు, ఇందిరాపార్కు, హిమాయత్నగర్, నారాయణగూడ, లిబర్టీ, ట్యాంక్బండ్ అంబేద్కర్ విగ్రహం, లక్షీకపూల్ సహా నగరంలో నలుదిక్కులు 'ఐద్వా' అఖిల భారత మహాసభ నిర్వహణ ప్రచార అలంకారాలు ఆకర్షిస్తున్నాయి. చౌరస్తాల్లో పెద్ద పెద్ద ఫెక్సీలు ఏర్పాటు చేశారు. తోరణాలతో సర్కిళ్లను సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. ఈ ఏర్పాట్ల కోసం రాత్రివేళల్లో కార్యకర్తలు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు మహాసభ నిర్వహణ బాధ్యతల్ని స్వచ్ఛందంగా తమ భుజ స్కందాలపై వేసుకొని, ఉత్సాహంగా, ఉత్తేజంగా పనిచేస్తున్నారు.

### భారీ ర్యాలీ... బహిరంగసభ

25వ తేదీ ఉదయం 9.30 గంటలకు జాతీయ మహాసభఐద్వా పతాకావిష్కరణతో ప్రారంభమవుతుంది. అదే రోజు మధ్యాహ్నం సుందరయ్య విజ్ఞానకేంద్రం నుంచి నారాయణగూడ, ఆశోక్ నగర్, ఆర్టీసి క్రాస్ రోడ్స్ మీదుగా బస్భవన్ గ్రౌండ్ వరకు భారీ మహిళా ప్రదర్శన జరుగుతుంది. ఆ తర్వాత అక్కడే బహిరంగ సభ నిర్వహిస్తారు. దీనిలో ఐద్వా అఖిల భారత ఆధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.కె. శ్రీమతి టీచర్, మరియం ధావలే సహా పలువురు అగ్రనేతలు పాల్గొంటారు. విదేశీ ప్రతినిధులు ఇప్పటికే తమ సౌహార్ద్ర సందేశాలు పంపారు.

### వెయ్యిమంది ప్రతినిధులు ...

మహాసభకు 26 రాష్ట్రాల నుంచి ప్రతినిధులతో కలుపుకుని మొత్తం వెయ్యి మంది వరకు హాజరవుతారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేస్తున్నారు. నిర్వహణ ఏర్పాట్ల కోసం 22 కమిటీలను ఏర్పాటు చేశారు. రవాణా, సోషల్ మీడియా, ప్రచారం, ఎగ్జిబిషన్, వలంటరీ సహా పలు కమిటీలు ఏర్పాటయ్యాయి.

### ఫొటో ఎగ్జిబిషన్ ...

జాతీయ మహాసభ ప్రారంభానికి ఒక్కరోజు ముందు 24వ తేదీ ఉదయం 11.30 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐద్వా స్ఫూర్తిదాయక పోరాటాల ఫొటో ఎగ్జిబిషన్ను రాష్ట్ర మహిళా సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనుసూయ (సీతక్క) ప్రారంభిస్తారు. ఈ ఎగ్జిబిషన్ ఈ నెల 28 వరకు కొనసాగుతుంది. ఈ ఎగ్జిబిషన్ కోసం ప్రత్యేక థీమ్లను ఎంచుకున్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర, స్వాతంత్ర్యోద్యమంలో మహిళలు, మాతా శిశువుల సంక్షేమం, మహిళలు-ఆరోగ్యం, మహిళలు చదువు, మహిళలు-మీడియా ఇలా భిన్నమైన థీమ్లను ఏర్పాటు చేశారు. వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలు, ఐద్వా ధృవతారలు, ఉద్యమాలు, ఐక్య ఉద్యమాలు, ఐలమ్మ ట్రస్ట్ కార్యకలాపాలు వంటి అనేక అంశాలతో ఈ ఎగ్జిబిషన్ ఆకట్టుకోనుంది.

ప్రగతిశీల మహిళాభ్యుదయమే లక్ష్యంగా 'ఐద్వా' 14వ జాతీయ మహాసభ హైదరాబాద్లో ప్రారంభమవుతుంది. ఈనెల 25 నుంచి 28 వరకు జరిగే ఈ మహాసభకు రాష్ట్ర రాజధాని గ్రేటర్ హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. జిల్లాల్లోనూ మహాసభ స్ఫూర్తిని రగిలించేలా ప్రధాన కూడళ్లలో ధవళవర్ణ ఐద్వా పతాకాలు, తోరణాలు, ఫ్లెక్సీలతో అలంకరించారు. జాతీయ మహాసభ జరిగే హైదరాబాద్ ఆర్టిసి కల్యాణ మండపానికి తెలంగాణ సాయుధ పోరాట వీరనారి మల్లు స్వరాజ్యం ప్రాంగణంగా నామకరణం చేశారు. రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రవేశద్వారాన్ని చారిత్రక వారసత్వ సంపదైన చార్మినార్ ఆకృతిలో రూపొందించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి తరలివస్తున్న దాదాపు వెయ్యిమంది ప్రతినిధులకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వనుంది. వీరందరికీ వేర్వేరు చోట్ల వసతి ఏర్పాట్లు సమకూర్చారు. అతిథులను స్వాగతించేందుకు వలంటీర్లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం 'ఐద్వా' ధవళవర్ణ పతాకాలతో రెపరెపలాడుతూ ఆహ్వానితులను స్వాగతిస్తున్నది. గతంలో ఎన్నడూ తెలుగు రాష్ట్రాల్లో ఐద్వా అఖిల భారత మహాసభ జరిగిన దాఖలాలు లేవు. తొలిసారిగా హైదరాబాద్లో నిర్వహిస్తుండటంతో ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ దీని నిర్వహణను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. చిరకాలం గుర్తుండిపోయేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు వెయ్యిమంది ఐద్వా కార్యకర్తలు మూడు నెలలుగా నిద్రాహారాలు లేకుండా ఈ ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు.

### సాంస్కృతిక కార్యక్రమాలు ....

బస్ భవన్ గ్రౌండ్లో జరిగే బహిరంగ సభలో సభికుల్లో స్ఫూర్తిని రగిల్చేందుకు ప్రత్యేక సాంస్కృతిక బృందాలు కళాప్రదర్శనలు ఇవ్వనున్నాయి. దీనికోసం ఇప్పటికే రిహార్సల్ జరుగుతున్నాయి. సభకు భారీగా మహిళలు తరలిరానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బం దులూ లేకుండా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు. మొబైల్ మరుగుదొడ్లు వంటి కనీస అవసరాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### అమరులే స్ఫూర్తి ...

జాతీయ మహాసభ జరిగే కాన్ఫరెన్స్ హాల్ వద్ద అమరవీరుల చిత్రపటాలు ఏర్పాటు చేస్తున్నారు. వారి స్ఫూర్తితోనే మహాసభను నిర్వహిస్తున్నారు. మహాసభను విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళల్లో అభ్యుదయ స్ఫూర్తిని నింపేలా పాటల్ని రూపొందించి, వాటిని ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ పాటలు వైరల్గా మారాయి. మొత్తంగా అఖిల భారత మహాసభ నిర్వహణ తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఐద్వా ప్రతిష్ట మరింత ఇనుమడిస్తుందనడంలో సందేహం లేదు.

---

ఫర్నిచర్ దుకాణంలో...

# అగ్నిప్రమాదం

### భవనంలో ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురు



**టి మీడియా, జనవరి 24, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్ నాంపల్లిలో భారీ అగ్ని ప్రమాదం ఘటనలో 7 గంటలుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నాంపల్లిలోని బచ్చా క్రిస్టల్? ఫర్నిచర్ దుకాణంలో మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మంటలు చెలరేగాయి. నాలుగంతస్తులున్న ఈ భవనంలోని అన్ని ఫ్లోర్లకు మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న పోలీసులు, హైడ్రా, విపత్తు నిర్వహణ బృందం సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది 10 ఫైర్ ఇంజిన్ వాహనాలు, స్కైలిఫ్ట్ క్రేన్ సహాయంతో మంటలు ఆర్పేశారు. అయితే పొగ దట్టంగా కమ్ముకోవడంతో సహాయక చర్యలు వేగంగా సాగడం లేదు. చివరకు ఎన్డీఆర్?ఎఫ్ బృందాన్ని కూడా రంగంలోకి దింపారు.

### రోబో సాయం

అధికారులు భవనం లోపల చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు రోబోను రంగంలోకి దింపారు. రోబో భవనం లోపలకి వెళ్లి చిక్కుకుపోయిన వారు ఎక్కడ ఉన్నారో గుర్తుస్తుందని తెలిపారు. మరోవైపు హైదరాబాద్ సీపీ సజ్జనార్, అగ్నిమాపక డీజీ విక్రమ్ సింగ్ మాన్ ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. భవనంలోని గ్రౌండ్? ఫ్లోర్?లో మంటలు మొదలయ్యాయని ప్రమాద సమయంలో బయటపడ్డ సిబ్బంది చెబుతున్నారు.

### మంటల్లో ఇద్దరు చిన్నారులు

భవనంలో ఆరుగురు చిక్కుకుపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ దుకాణంలో మొత్తం మూడు కుటుంబాలు పని చేస్తున్నాయి. వారిలో వాచ్ మెన్ ఇద్దరు పిల్లలు, మరో కుటుంబంలోని నలుగురు పెద్దవారు చిక్కుకున్నట్లు సమాచారం. పిల్లల తల్లిదండ్రులు లక్ష్మి, యాదయ్య పని కోసం బయటికి వెళ్లారు. సెల్లర్?లో వారి పిల్లలు ప్రణీత 6వ తరగతి, అఖిల్ 2వ తరగతి చిక్కుకున్నారు. పెద్దవారిలో ఫర్నిచర్ సప్లై చేసే వాహన డ్రైవర్ సయ్యద్ హబీబ్ (40), బిల్డింగ్?లో పదేళ్లుగా పని చేస్తున్న మహమ్మద్ ఇంతియాజ్ (27) ఉన్నాడు. భవనంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అగ్నిమాపక సిబ్బంది రోబో సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. వారిని రక్షించేందుకు భవనంలోకి వెళ్లే అవకాశం లేకపోవడంతో, మరో భవనం నుంచి ప్రవేశించినట్లు సమాచారం. ఫర్నిచర్ దుకాణంలో ఇద్దరు చిన్నారులు సహా మరో ముగ్గురు ఉన్నట్లు దుకాణం వాచ్?మెన్ లాల్ కాన్ తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో దుకాణం సెల్లార్?లో తన తల్లిదండ్రులు బేబీ ఉస్మాన్ ఖాన్ ఉన్నట్లు తెలిపారు.

### అధికారులకు పొన్నం ఆదేశాలు

ఈ అగ్ని ప్రమాదంపై హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. జిల్లా కలెక్టర్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్?లతో ఫోన్?లో మాట్లాడారు. ఘటనకు సంబంధించిన కారణాలు అడిగి తెలుసుకున్నారు. మంటలు విస్తరించకుండా చూడాలని, పక్క భవనాలు ఖాళీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంటలు అదుపులోకి తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మరోవైపు సంఘటన స్థలానికి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి చేరుకున్నారు.

## తగ్గుతున్న గాలి నాణ్యత

కాలుష్య కోరల్లో విజయవాడ



3లో..

---

# టీజీవో, టీఎన్జీవో మధ్య కోల్డ్‌వార్

- డైరీ ఆవిష్కరణ ఆజ్యం పోసిందా..?





**టి మీడియా, జనవరి 24, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీలో నేతల మధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడ్డట్టు తెలుస్తోంది. ప్రధానమైన రెండు సంఘాల మధ్య కోల్డ్ వార్ నడుస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. ఇటీవల సచివాలయంలో నిర్వహించిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమమే ఇందుకు కారణమన్న చర్చ జరుగుతోంది ఉద్యోగ వర్గాల్లో. అసలే ఉద్యోగ సంఘాల్లో ఉన్న సమస్యలకు ఈ వ్యవహారం ఆజ్యం పోసిందన్నది కొందరి విశ్లేషణ. ప్రస్తుతం ఉద్యోగుల జేఏసీలో సుమారు 208 సంఘాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఇందులో లక్షా 25వేల మంది ఉద్యోగులున్న తెలంగాణ నాన్ గెజిటెడ్ సంఘంతోపాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, ఉపాధ్యాయ సంఘాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇక జేఏసీ ఏర్పడినప్పటి నుంచి ఉద్యోగ సమస్యలపై ఉద్యమిస్తున్నారు. ఈ క్రమంలో... ఇటీవల తెలంగాణ గెజిటెడ్ అధికారుల సెంట్రల్ యూనియన్? నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్?ని ఆవిష్కరించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉద్యోగులకు పెండింగ్? ఉన్న ఒక డీఏను ఈ కార్యక్రమంలో ప్రకటించారు సీఎం. మిగతా సంఘాలకు ఇదే ఇబ్బందిగా మారినట్టు చెప్పుకుంటున్నారు. ఉద్యోగుల జేఏసీ పక్షాన టీజీవోలే ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ తీసుకుని కార్యక్రమం నిర్వహించి క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం జరిగిందన్నది మిగతా వాళ్ళ ఆరోపణ. ప్రస్తుతం 64 పెండింగ్ అంశాలపై ప్రభుత్వంతో జేఏసీ పోరాడుతోంది. ఈ పరిస్థితుల్లో రెండు ప్రధాన సంఘాలైన టీజీవో, టీఎన్జీవో మధ్య మనస్పర్ధలు రావడంతో ఉద్యోగుల్లో కూడా ఆందోళన వ్యక్తమవుతోందట. హక్కుల కోసం పోరాడాల్సిన నాయకులు, ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాల్సిన ఉద్యోగ సంఘాలు ప్రస్తుతం తీసుకుంటున్న నిర్ణయాలతో చులకన అవుతామన్న అభిప్రాయం ఉంది ఎంప్లాయిస్?లో.జేఏసీ నాయకుల మధ్య మనస్పర్థలు రావడానికి మరో కారణం కూడా ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. ఇటీవల కొద్ది మంది ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులు వచ్చాయి. వాటివల్ల వారికి గెజిటెడ్ హోదా దక్కింది. దీంతో.... టీఎన్జీవోలో కీలకంగా వ్యవహరించే అవకాశం కోల్పోతామని భావించి యూనియన్ బైలాస్?లో మార్పులు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని సీఎస్?కు వినతిపత్రం సమర్పించారు. వాళ్ళు అడిగినట్టు యూనియన్ బైలాస్?లో మార్పులు చేస్తే మిగతా ఉద్యోగ సంఘాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, ఎలాంటి మార్పులకు అన్నిమతించవద్దంటూ.... టీజీవోలు కోర్టును ఆశ్రయించారు. తీర్పు కూడా వాళ్ళకు అనుకూలంగా వచ్చినట్టు తెలుస్తోంది. మరోవైపు ప్రభుత్వం తమకు గెజిటెడ్ హోదా మాత్రమే ఇచ్చి, జీతాల పెంపు, ఇతర అంశాలను స్పష్టం చేయని కారణంగా ఇబ్బందులు ఏర్పడతాయంటూ ప్రమోషన్? వచ్చిన టీఎన్జీవోలు వాపోతున్నారు. ఈ క్రమంలో.... ఉద్యోగుల జెఏసి త్వరలో కీలక సమావేశం ఏర్పాటు చేసి అన్ని అంశాలపై చర్చించాలనుకుంటున్నట్టు తెలిసింది. ఆ మీటింగ్? తర్వాత ఇప్పుడున్న సంఘాలన్నీ జేఏసీలో కొనసాగుతాయా లేక తప్పుకుంటాయా అన్న చర్చ కూడా జోరుగా జరుగుతోంది .

---

# సింగరేణిపై కట్టుకథలు వస్తున్నాయి

- ఉద్యోగుల మానసికస్థైర్యాన్ని దెబ్బతీసేలాపుకార్లు
- ప్రతిష్టను భంగం చేస్తానంటే ఊరుకోను
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**టి మీడియా, జనవరి 24, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా కథనాలు, పుకార్లు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులు అంటూ ఒక పత్రిక రాసిన విషపు కథనంతో వివాదం మొదలైందని గుర్తు చేశారు. కట్టుకథలు, ఊహాగానాలతో రోజుకో కథ వండివారుస్తున్నారని, ఏ దోపిడీదారు కోసమే, ఎవరి ప్రయోజనాల కోసమో ఈ కథనాలు వస్తున్నట్లు అనిపిస్తోందని, కొద్దిమందికి లబ్ధి చేసేందుకు సింగరేణిలో సైట్ విజిట్ అనే నిబంధన పెట్టారని ఊహించుకుని రాశారని తెలిపారు. అనుకున్న వ్యక్తులకు టెండర్లు ఇచ్చేందుకే నిబంధనలు మార్చారని కథలు అల్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సైట్ విజిటింగ్ అనేది తనకు మేలు జరిగేందుకే పెట్టారని రాశారని, ఒక పత్రిక కథనం ఆధారంగా మరో నేత ఒక లేఖ రాశారని పేర్కొన్నారు.సింగరేణి అనేది ఒక అటానమస్ సంస్థ అని, సింగరేణి సంస్థలో ప్రతి నిర్ణయం మంత్రిమండలి వద్దకు రాదని భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణి సంస్థ ప్రోసీజర్స్ ప్రకారమే నిర్ణయాలు జరుగుతాయని అన్నారు. ఆరోపణలు రాగానే టెండర్లు రద్దు చేయాలని చెప్పి వెళ్లిపోయానని, తర్వాత అయినా తప్పు గ్రహించి మార్చుకుంటారని భావించానని తెలిపారు.సైట్ విజిట్ అనే నిబంధన కోల్ ఇండియా 2018లో పెట్టిందని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.2018, 2021లో తాము అధికారంలో ఉన్నామా అని ప్రశ్నించారు. సెంట్రల్ మైనింగ్, డిజైనింగ్ అండ్ ప్లానింగ్ అనే సంస్థ సైట్ విజిట్ అనే నిబంధన పెట్టిందని, కేంద్ర ఆధీనంలోని ఎన్ఎండీసీ కూడా 2021లో బిడ్డర్లు సైట్? విజిట్? సర్టిఫికెట్? అప్?లోడ్? చేయాలని నిబంధన పెట్టిందని అన్నారు.దేశంలోని చాలా కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్ర సంస్థలు సైట్? విజిట్? నిబంధనలు అమలు చేస్తున్నాయని, అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ రైల్వే, హిందూస్థాన్? కాపర్? లిమిటెడ్?లోనూ ఇదే నిబంధన ఉందని, కాంట్రాక్టర్?, వెండర్? సైట్? విజిట్? చేయాలని హెచ్?పీసీఎల్?లోనూ ఉందని గుర్తు చేశారు.

### టెండర్లు దక్కించుకున్నది బీఆర్ఎస్ నేతలే

సైట్ విజిట్ అనే నిబంధన దేశంలో ఎక్కడా లేదన్నట్లు దుష్ప్రచారం చేశారని, ఒక పత్రిక దురుద్దేశంతో రాసిన కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని గుర్తు చేశారు. టెండర్లు రద్దు చేయకపోతే ప్రజల్లో అపోహలు పెరుగుతాయని వెంటనే రద్దుకు ఆదేశించానని గుర్తు చేశారు. మైనింగ్ సంస్థల్లో వాహనాలు నడుపుతున్న వారికి డీజిల్‌పై పన్ను మినహాయింపు దేశంలో ఎక్కడా లేదని, డీజిల్ చోరీ జరగకుండా చూడాలని ఆదేశించానని, నైనీ కోల్ బ్లాక్కు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని అన్నారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే 20 టెండర్లు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, సృజన్‌రెడ్డి మామ ఉపేందర్‌రెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకున్నది వాళ్లేనని, కాంట్రాక్టుల ఆశ చూపి కందాల ఉపేందర్‌రెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని తెలిపారు. సృజన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డితో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కల్యాణఖని ఓపెన్ టెండర్ దక్కించుకున్నది ఆర్.విద్యాసాగర్‌రావు సంస్థ అని, ఆర్జీ ఓసీ-2 టెండర్ దక్కించుకున్నది సీ-5 ఇంజినీరింగ్ సంస్థ, సీ-5 ఇంజినీరింగ్ డైరెక్టర్లు నిశాంత్‌రావు, మదన్‌మోహన్‌రావు బీఆర్ఎస్ నేతల బంధువులేనని తెలిపారు. ఎస్ఆర్పీ- ఓపీ2 టెండర్ సంస్థ దక్కించుకున్నది హర్ష కంపెనీ అని, తమ హయాంలో వేసిన 5 టెండర్లలో 4 టెండర్లు దక్కించుకున్నది బీఆర్ఎస్ నేతలేనని, పారదర్శక టెండర్ల వల్లే బీఆర్ఎస్ నేతలు కూడా టెండర్లు పొందగలిగారని భట్టి వివరించారు.

# రోడ్లపై ఆగిపోతున్న ఆర్టీసీ బస్సులు

● ఎలక్ట్రిక్‌లోనూ ఇదే పరిస్థితి

**టి మీడియా, జనవరి 24, హైదరాబాద్ బ్యూరో :**
ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం'. బస్సులోకి ఎక్కగానే కనిపించే నినాదమిది. అయితే అధ్వాన్న నిర్వహణ కారణంగా మొరాయిస్తున్న బస్సులతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని సందర్భాల్లో అకస్మాత్తుగా ఆగిపోతున్నాయి. ప్రధానంగా గత కొన్నేళ్లుగా డొక్కు బస్సులతోనే నెట్టుకొస్తున్న ఫలక్?నుమా, జీడిమెట్ల, ముషీరాబాద్, చెంగిచెర్ల డిపోల్లో ఈ సమస్య సర్వసాధారణంగా మారిపోయింది. పాత బస్సులు మాత్రమే కాదు, కొత్తగా తీసుకొచ్చిన ఎలక్ట్రిక్? బస్సుల్లోనూ ఇదే పరిస్థితి. నాణ్యత లేని విడిభాగాలు వాడటమే ఈ పరిస్థితికి కారణమా? అనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు.



**నాసిరకం విడిభాగాలే కారణమా**
బస్సుల రిపేర్? కోసం వాడే నాణ్యత లేని విడిభాగాలు ప్రయాణికుల భద్రతకు పరీక్ష పెడుతున్నాయి. ప్రామాణిక కంపెనీల నుంచి సకాలంలో అందడం లేదనే కారణాలతో నాణ్యత లేనివి స్థానికంగా కొని వినియోగిస్తున్నారు. దీనివల్ల బ్రేక్?డౌన్? సమస్యలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇలాంటి విడి భాగాలతో బస్సు జీవితకాలం తగ్గిపోతోంది. దీనికి ప్రయాణికుల రద్దీ మరింత ఆజ్యం పోసినట్లుగా అవుతోంది. ఓవర్? లోడ్? కారణంగా డ్రైవర్లు సకాలంలో బస్సును అదుపు చేయలేకపోతున్నారు. 100 మీటర్ల ముందు బ్రేక్? వేస్తే కిర్ర్? మంటూ ఆగే పరిస్థితి నెలకొంటోంది.

**మచ్చుకు కొన్ని ఘటనలు**
జనవరి 13 : ఫలక్?నుమా డిపో బస్సు శాలిబండలో ఆగిపోవడంతో హిమ్మత్?పురా జంక్షన్? వైపు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో గమ్యస్థానాలకు చేరుకోవాలని పోలీసులు వాహనదారులకు సూచించారు.
జనవరి 6 : సికింద్రాబాద్? నుంచి బోరబండ వైపుగా వెళ్తున్న రాణిగంజ్? డిపో బస్సు ప్యారడైజ్? మెట్రోస్టేషన్? సమీపంలో అర్ధాంతరంగా ఆగిపోయింది. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్? విభాగం 'ఎక్స్?' ఖాతాను గమనించినట్లయితే వారంలో పదుల సంఖ్యలో బస్సులు ఆగిపోతున్నటువంటి ఘటనలు దర్శనమిస్తాయి. డిసెంబర్? 29న కంటోన్మెంట్? డిపోకు చెందిన ఓ ఎలక్ట్రిక్? బస్సు(ఈవీ) బేగంపేట్? ఫ్లైఓవర్ మధ్యలో ఆగిపోయింది. ఈ మార్గం గుండా గంటకు వందలాది వాహనాలు వెళ్తుంటాయి. మధ్యలో బస్సు ఆగిపోవడం వల్ల పంజాగుట్ట కూడలిపై ఆ ప్రభావం పడింది. ఆ మధ్యలో ఉన్న కిలోమీటర్ల దూరం ప్రయాణానికి కనీసం 20 నుంచి 30 నిమిషాల సమయం పట్టింది. కొద్ది రోజుల క్రితం నిర్మల్? నుంచి నిజామాబాద్? మార్గంలో వెళ్తున్న ఎలక్ట్రిక్? బస్సు మామిడిపల్లి సమీపంలోని అర్బన్? పార్కువద్ద ఒక్కసారిగా ఆగిపోయింది. ప్రయాణికులు దిగి మరో బస్సు కోసం పడిగాపులు కాసినప్పటికీ ఫలితం లభించలేదు. మరో బస్సు ఎంత చూసిన పూర్తిగా ప్రయాణికులతో నిండి ఉండడంతో ఎక్కే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల నిర్మల్? నుంచి నిజామాబాద్? వెళ్తున్న మరో ఎలక్ట్రిక్? బస్సు ఆర్మూర్? బస్టాండ్? నుంచి బయలు దేరిన కొన్ని నిమిషాలకే ఆర్మూర్? చౌరస్తాలో మొరాయించి ఆగిపోయింది. బ్యాటరీలో సమస్య తలెత్తడంతో సిబ్బంది వచ్చే వరకు బస్సు కదలని డ్రైవర్ చెప్పడంతో ప్రయాణికులు అసహనంతో దిగిపోయారు. మరో బస్సులో చేరాల్సిన గమ్యానికి చేరుకున్నారు.

**మార్గమధ్యలో మొరాయిస్తున్న ఈ-బస్సులు**
వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ డీజిల్? బస్సుల స్థానంలో సమూలంగా ఎలక్ట్రిక్? బస్సులను తీసుకువస్తోంది. అయితే కొన్నిసార్లు సాంకేతిక కారణాలతో మార్గమాధ్యలోనే ఆగిపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. బ్యాటరీ వేడెక్కడం, లోబ్యాటరీ లాంటి సమస్యలు తలెత్తుతున్నాయని ఆర్టీసీ డ్రైవర్లు చెబుతున్నారు. చిన్న సమస్యలు ఎదురైతే సాంకేతిక సిబ్బందికి ఫోన్? ద్వారా వీడియో కాల్ చేసి సమస్యలు పరిష్కరించుకుంటున్నామని చెబుతున్నారు.




## ద్రౌపతి ముర్మును ఆదర్శంగా తీసుకోవాలి

● సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి వి రజిని

**టీ మీడియా, జనవరి 24, ఆత్మకూరు:**
బాలికలు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి రజని అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అమరచింతలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ బాలికలు రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూ వారి లక్ష్యాలను చేదించాలని సూచించారు. బాలికలకు న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు తమ సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. బాల్య వివాహ ముక్త్ భారత్ లో భాగంగా ప్రతి ఒక్కరు కూడా బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ఉండి బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మూలించాలని తెలియజేశారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మానస మాట్లాడుతూ బాలికలు తీసుకోవలసిన పోషక ఆహార పదార్థాలు మరియు పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. వివిధ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థినిలకు బహుమతులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ప్రధానం చేశారు. కార్యక్రమంలో అమరచింత ఎస్సై స్వాతి డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు కలంపాష, ప్రధానోపాధ్యాయురాలు శారదా, పద్మమ్మ, విశ్రాంతి ఉపాధ్యాయుడు షేక్ అహ్మద్, సిఆర్పి స్వామి , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జాతీయ బాలిక దినోత్సవం

● పాల్గొన్న మున్సిఫ్ కోర్ట్ జడ్జి శిరీష

**టీ మీడియా, జనవరి 24 ,ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ఎం.వి. రామన్ ఉన్నత పాఠశాల (సీబీ ఎస్ ఈ ) నందు ప్రిన్సిపల్ ఆన్సీ శ్రీధర్ గౌడ్ అధ్యక్షతన జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మున్సిఫ్ కోర్టు జడ్జి జె. శిరీషా ముఖ్య అతిథిగా హాజరై బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కులు, చట్టపరమైన రక్షణలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత నిర్బంధ విద్య,హక్కు చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, ఫోక్సో చట్టం, గృహహింస నివారణ చట్టం, అలాగే బాలబాలికల ఉన్నత విద్య అవకాశాలపై వివరించారు. ప్రిన్సిపల్ ఆన్సీ శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న మహిళలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థినులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. పాఠశాల చైర్మన్ డా.ఎం.శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు విలువలను పాటిస్తూ నైతికంగా జీవించాల్సిన అవసరాన్ని వివరించారు. నేరాలకు పాల్పడితే చట్టం కఠినంగా శిక్షిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాములు బాలికలకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆదర్శంగా ఎదగాలని అన్నారు. సీనియర్ లాయర్ నారాయణ గౌడ్ సివిల్ కేసులు -- క్రిమినల్ కేసుల మధ్య తేడాలను భారత రాజ్యాంగ విశిష్టతను గురించి వివరించారు. అలాగే ఆత్మకూరు పట్టణ సబ్ ఇన్?స్పెక్టర్ జయన్న మోటార్ వెహికల్ చట్టంపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడప రాదని, వాహనాలు నడిపి పోలీసులకు పట్టు పడినచో వారి తల్లిదండ్రులు శిక్షార్హులని, 18 సంవత్సరాలు నిండిన వారు లైసెన్స్ తీసుకోవాలని, కచ్చితంగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డా. ఎం. శ్రీధర్ గౌడ్ , ప్రిన్సిపల్ ఆన్సీ శ్రీధర్ గౌడ్ , జడ్జి జె. శిరీషా , బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాములు, ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్ , సీనియర్ లాయర్లు గంగాధర్ గౌడ్ , నారాయణ గౌడ్ , ముక్తేశ్వర్ సబ్ ఇన్స్పెక్టర్ జయన్న, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రతి భక్తునికి అమ్మవారి దర్శనం

● ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్

**టీ మీడియా, జనవరి 24, మేడ్చల్:**
శ్రీ చిత్తరమ్మ దేవి ఉత్సవాల సందర్భంగా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయుచున్నట్టు డిసిపి కుత్బుల్లాపూర్ సి. ఎన్. కోటిరెడ్డి ఆధ్వర్యంలో అడిషనల్ డీసీపీ పురుషోత్తం, ఏసిపి కుత్బుల్లాపూర బాల గంగిరెడ్డి ఆధ్వర్యంలో ఈ యొక్క బందోబస్తు పర్యవేక్షణ చేయడం ఏర్పాటు చేయడం జరుగుతుందని .ఇద్దరు ఏసీపీ లు, పదిమంది ఇన్స్పెక్టర్లు, 30 మంది ఎస్ఐలు, 15 మంది కానిస్టేబుల్స్ ఆర్మ్డ్ గార్డ్ బాంబ్స్క్వాడ్ ఏఆర్ పోస్టులతో ఈ యొక్క బందోబస్తు నిర్వహించడం జరుగుతుంది. దీని అదనంగా ట్రాఫిక్ సిబ్బంది 100 మందితో ఈ యొక్క బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కాకుండా ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కాకుండా వచ్చే ప్రతి భక్తునికి అమ్మవారి దర్శనం చేపించాలనే ఉద్దేశంతో ఈ స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ తెలియజేశారు.



## స్థల పరిశీలన చేసిన అధికారులు

**టీ మీడియా ,జనవరి 24 ,చిన్నచింతకుంట:**
శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం అమ్మపురం గ్రామం శివారులో గల శ్రీ స్వామివారి ఆలయం దగ్గర రాజగోపురం ముందు రౌండ్ షెడ్ వేయడానికి మరియు పాత ధర్మశాల కోనేరు దగ్గర భక్తులకు దాసంగాల షెడ్డు నిర్మించుటకు పంచాయతీరాజ్ శాఖ డీ ఈ లక్ష్మణ్ గౌడ్, ఏఈ గోవర్ధన్ రెడ్డి స్థల పరిశీలన చేశారు. ఈ యొక్క షెడ్డు మూడ నిధుల కెళ్ళి మంజూరు అయినట్లు తెలిపినారు త్వరలోనే ఈ యొక్క షెడ్లను ప్రారంభం చేస్తామని ఆలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి భాస్కరాచారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## బొడ్మట్ పల్లిలో బాలికల దినోత్సవం

**టీ మీడియా, జనవరి 24 ,టేక్మాల్ ప్రతినిధి:**
మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో ఉన్న బొడ్మాట్ పల్లి గ్రామం లో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ప్రథమ పౌరుడుతలారి అవినాష్ కుమార్ హాజరై ఆడపిల్ల, ఇంటికి దీపం...సమాజానికి వెలుగు.. దేశానికి చుక్కాని...అని కొనియాడారు.ఆడపిల్లల బంగారు భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరు తోడ్పడాలన్నారు. అంగన్వాడి టీచర్ దీపిక మాట్లాడుతూ బాలిక సంరక్షణ, రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, బేటి బచావో బేటి పడావో, కిశోర వికాసం, కేజీబీవీ పాఠశాలలో, అంగన్వాడి సెంటర్ ద్వారా పౌష్టికాహారాన్ని అందజేసి, సంక్షేమ పథకాల ద్వారా బాలికల అభివృద్ధికి తోడ్పడుతున్నాయి. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి,దీపిక హెల్పర్ గడ్డం అమల, గ్రామస్తులు చిన్నారులు పాల్గొన్నారు.



## బీజేపీలో భారీగా చేరికలు

**టీ మీడియా ,జనవరి 24 ,ఆత్మకూరు :**
మక్తల్ నియోజకవర్గం ఆత్మకూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ చేతగాని పాలనపైన,బి ఆర్ స్ పార్టీ అవినీతిపైన విసుగు చెందిన 70 మందికి పైగా కార్యకర్తలు నరేంద్రమోడీ అడుగు జాడల్లో నడవాలని,బీజేపీ యువకిశోరం, జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ఆశయ సాధనకోసం పని చేయాలనీ, మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ స్ఫూర్తితో ఆత్మకూర్ మున్సిపాలిటీని కాషాయమయం చేయాలనీ, టౌన్ అధ్యక్షుడు మండ్ల సురేష్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ సహకారంతో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జేజమ్మ చేతుల మీదుగా బీజేపీ కండువా కప్పుకొని అత్మకూర్ మిందిపాలిటిని అరుణమ్మ కు కానుకగా ఇస్తామని కొత్తగా బీజేపీ పార్టీలోకి వచ్చిన కార్యకర్తలు తెలియజేసారు.ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట జిల్లా మాజీ అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్, ఆత్మకూర్ మున్సిపాలిటీ ప్రభారి శ్రీనివాస్ ,బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజి ముదిరాజ్ , మాజీ మండల అధ్యక్షులు తమ్మలి విజయ్ , బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆనంద్ ,లక్ష్మికాంత్ , శ్యామ్,రఘు తది తరులు పాల్గొన్నారు.

## ఆదర్శ వంతంగా బోడగట్టు గ్రామం

● సర్పంచ్ భూంరెడ్డి

**టీ మీడియా, జనవరి 24 , టేక్మల్ ప్రతినిధి:**
టేక్మాల్ మండలం బోడగట్టు గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో శనివారం గ్రామ పెద్దల సమక్షంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ల భూమి రెడ్డి మాట్లాడుతూ, ప్రజల్లో సానుకూల మార్పు తీసుకొచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గ్రామ భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉందని ఆయన స్పష్టం చేశారు.గ్రామంలో మద్యం నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని అలాగే యువకులు, మహిళలు స్వచ్ఛమైన ఆలోచనలతో మార్పుకు నాంది పలకాలని సూచించారు.ప్రతి కుటుంబం గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, గ్రామంలో ఉన్న పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధిదీపాల మరమ్మత్తులు, అలాగే బాల్యవివాహాల నియంత్రణపై గ్రామ అభివృద్ధికి తోడ్పడే మౌలిక వసతులు ప్రజా సమస్యలపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ,రాజశేఖర్,ఉప సర్పంచ్, ఎర్రోళ్ల మల్లమ్మ, వార్డు సభ్యులు, సాయగౌడ్, నాగి లక్ష్మయ్య, దుర్గచారి, చిన్నోళ్ల సంగమ్మ, వెంకయ్య,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఉపాధికి కొత్త గ్యారంటీ

● ఎంపీ డీకే అరుణ

**టీ మీడియా, జనవరి 24 ,దేవరకద్ర :**
దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం పర్దీపూర్ గ్రామంలో విగసిత్ భారత్ జి రాంజీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ. మహబూబ్నగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి. డీకే అరుణమ్మ మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలు ఉపాధి లేక పట్టణాలకు తరలిపోతున్నారని అలా జరగకుండా ప్రజలకు ఉన్న గ్రామంలోని ఉపాధిని కల్పించాలననే ఉద్దేశంతో ప్రధానమంత్రి ఈ పథకాన్ని ప్రవేశపెట్టరని తెలిపారు.ఈ పథకంలో మొత్తం 125 రోజులు ప్రజలకు ఉపాధి దొరుకుతుందని,చిన్న చింతకుంట గ్రామం నుండి ఉద్యాల గ్రామము వయా నక్కల వంపు రహదారిపై బుజ్జి నిర్మాణము శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.
ఈ కార్యక్రమంలో చిన్నచింతకుంట అధ్యక్షుడు దశరథ, జిల్లా ఉపాధ్యక్షులు కురువ రమేష్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ పద్మజా రెడ్డి , బంద్రవల్లి సర్పంచ్ వెంకటేష్,శివకుమార్, నరేష్,శ్రీనివాసులు, వెంకటేష్,బాలరాజు, గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చొరబాటు దారులను తిప్పి పంపించాలి

● బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి

**టీ మీడియా, జనవరి 24, మేడ్చల్:**
జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ బాంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లింలైన అక్రమ చొరబాటు దారులను అరెస్ట్ చేసి తిప్పి పంపించాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ధర్మరక్షణ సభ నిర్వహించడం జరిగింది.ఈయొక్క కార్యక్రమానికి బౌరంపేట్ డివిజన్ నుండి తరలిన హిందూ సింహాలు పీసరి కృష్ణారెడ్డి, సింగాపురం జంగారెడ్డి, దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, ఎంబరి ఆంజనేయులు ముదిరాజ్, దమ్మగారి సీతారాంరెడ్డి, యాంజాల శ్రీనివాస్ రెడ్డి,నాసి శ్రీపాల్ రెడ్డి, మల్లప్పగారి హరినాథ్ రెడ్డి తదితరుల ఎంతో మంది దేశభక్తులు హిందుత్వవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ హిందువు జాగృతమై మన అయొక్క రాక్షసజా ఉపేక్ ప్రమాదం కా స్పందించి రోహింగ్యా ముస్మా నినాదం దేశం మొదలు పార్టీలు తరువాత వ్యక్తిగతం చివర అంటూ దేశం మా ప్రాణం దర్మం మా ఊపిరి గా మాకు సంగం నేర్పిన నినాదం భారతీయుడు ఐన ప్రతి ఒక్కరు ఇదే సంకల్పంతో పని చేస్తేనే భారతదేశానికి,భారత సంస్కృతికి,జాతికి రక్షణ, కొన్ని పార్టీలు కేవలం అధికారం కోసం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం దిగజారకుండా దేశ రక్షణ కోసం పాటుపడాలని కోరుకుంటున్నాను.

## మండల సీఎం కప్ టోర్నమెంట్

**టీ మీడియా, జనవరి 24, మేడ్చల్:**
దుండిగల్ గండి మైసమ్మ మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్స్ 29 , 30 వరకు ఎన్ ఎస్ కే కే పాఠశాల గాగిలాపూర్ లో నిర్వహించినట్లు ఇన్చార్జి పిడి రజిత జడ్.పి.హెచ్.ఎస్ దుండిగల్ విద్యాధికారి తెలిపారు ఈ టోర్నమెంట్స్ లో కబడ్డీ, వాలీబాల్, కోకో,చెస్, క్యారమ్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించబడునని అన్నారు ఆసక్తిగల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కోరారు సమాచారం కొరకు 9985902550 సంప్రదించవలసిందిగా తెలిపారు.

## పంచాంగ ఆవిష్కరణకు మంత్రి ధర్మపత్ని

**టీ మీడియా ,జనవరి 24 ,ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో పంచాంగ ఆవిష్కరణ చేసిన మంత్రి డా.వాకిటి శ్రీహరి ధర్మపత్ని వాకిటి లలితమ్మ. అనంతరం పట్టణంలో రామకృష్ణ కాలనీలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సాయి రాఘవేంద్ర ఇంటికి మర్యాద పూర్వకంగా కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించారు. జూరాల గద్వాల మధ్య జరుగుతున్న వంతెన పనులు మా చిన్నప్పటి కల అని ఈ ప్రాంతం అభివృద్ధికి గొప్ప అవకాశం అని సాయి తండ్రి డాక్టర్ ఎం. రాములు మంత్రి ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్‌లో చేరికలు

**టీ మీడియా, జనవరి 25,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పండగ వెంకటేష్ ముదిరాజ్ శ్రీకాంత్ గౌడ్ పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ఏ ఆర్ సాదు యాదవ్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్ శివారెడ్డి నరసింహారెడ్డి రాజు చారి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మేడారం జాతరకు ప్రత్యేక రైళ్లు

- రిజర్వేషన్ లేకుండానే ప్రయాణం

**టి మీడియా, జనవరి 24, హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రంలో వివిధ ప్రాంతాల మధ్య ఈ నెల 28 నుంచి అక్టోబరు 1వ తేదీ వరకు రైల్వే శాఖ జన సాధారణ రైళ్లను ప్రకటించింది. ఇవి వరంగల్?, ఖాజీపేట స్టేషన్లకు చేరుకునేందుకు ఉపయోగపడనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతరను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు వన దేవతలను దర్శించుకోవడానికి వస్తుంటారు. ఆయా స్టేషన్ల నుంచి 98 కిలోమీటర్ల దూరంలో ఉన్న మేడారానికి రైలు మార్గం లేకపోవడంతో జాతరకు వెళ్లాలంటే రోడ్డు ప్రయాణం చేయాల్సిన పరిస్థితులున్నాయి.




**ప్రత్యేక రైళ్లు ఇవే**
ఈ ప్రత్యేక రైళ్లలో అన్నీ జనరల్? బోగీలే ఉంటాయి. రిజర్వేషన్? లేకుండా అప్పటికప్పుడు టికెట్? తీసుకుని రైలు ఎక్కొచ్చు. ఈ రైళ్లన్నీ ఈ నెల 28 నుంచి అందుబాటులోకి రానున్నాయి.
అందుబాటులో ఉండే తేదీలు
సికింద్రాబాద్?-మంచిర్యాల ఈ నెల 28, 30, ఫిబ్రవరి 1,మంచిర్యాల-సికింద్రాబాద్? ఈ నెల 28, 30, ఫిబ్రవరి 1,సికింద్రాబాద్?-సిర్పూర్?కాగజ్?నగర్? ఈ నెల 29, 31, సిర్పూర్?కాగజ్?నగర్?-సికింద్రాబాద్? ఈ నెల 29, 31,నిజామాబాద్?-వరంగల్? ఈ నెల 28-31 వరకు,వరంగల్?-నిజామాబాద్? ఈ నెల 28-31 వరకు,కాజీపేట-ఖమ్మం ఈ నెల 28-31 వరకు,ఖమ్మం-కాజీపేట ఈ నెల 29-ఫిబ్రవరి 1,ఆదిలాబాద్?-కాజీపేట ఈ నెల 28న,కాజీపేట-ఆదిలాబాద్? ఈ నెల 29న

**మేడారం మహా జాతరకు రూ.3.70 కోట్లు నిధులు**
కేంద్ర ప్రభుత్వం మేడారం మహా జాతరకు నిధులు విడుదల చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్?రెడ్డి చొరవతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన మంత్రిత్వ శాఖలు రూ.3.70 కోట్లను శుక్రవారం విడుదల చేశాయి. ఈ మేరకు కిషన్ రెడ్డి కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మేడారం చుట్టుపక్కల ఉన్న ములుగు, తాడ్వాయి, లక్నవరం, మల్లూరు, మేడారం, దామరవాయి, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించడం కోసం 'గిరిజన సర్క్యూట్?' పేరిట గతంలో రూ.80 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. అలాగే యునెస్కో గుర్తింపు లభించిన రామప్ప దేవాలయ అభివృద్ధి కోసం రూ.140 కోట్లు కేంద్రం అందించిందని తెలిపారు. ఈసారి భక్తుల సౌకర్యార్థం జాతర జరిగే నాలుగు రోజుల పాటు, దక్షిణ మధ్య రైల్వే శాఖ 30 ప్రత్యేక రైళ్లను కూడా నడుపుతోందని పేర్కొన్నారు.రెండేళ్లకొకసారి జరిగే మహాజాతరకు భక్తులను చేరవేయడంలో ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. హనుమకొండ, వరంగల్? బస్టాండ్ల నుంచే కాకుండా ఉమ్మడి జిల్లాలోని ముఖ్య పట్టణాల నుంచి కూడా జాతరకు వెళ్లడానికి ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉన్నాయి.

**ఆదరణ ఎక్కువే**
వరంగల్?, కాజీపేట, మహబూబాబాద్? రైల్వేస్టేషన్లకు చేరుకునేలా ప్రత్యేక రైళ్లు ఉంటే విజయవాడ, మధిర, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రచలం రోడ్డు, మహబూబాబాద్? జిల్లాలోని డోర్నకల్?, అటు హైదరాబాద్?, సికింద్రాబాద్?, సిర్పూర్? కాగజ్?నగర్?, బల్లార్ష నుంచి భక్తులకు ఉపయుక్తం కలుగుతుంది. ఇలా రైళ్లంటే బస్సు ప్రయాణ దూరం తగ్గుతుంది. మేడారం జాతరకు ప్రత్యేక రైళ్లు నడిపితే ఆదరణ ఎక్కువే ఉంటుంది. సుదూర భక్తులు వరంగల్?, కాజీపేట, మహబూబాబాద్? వరకు రైళ్లలోనే వచ్చి అక్కడి నుంచి బస్సు ప్రయాణం ద్వారా మేడారం వెళ్లొచ్చు.

**గతంలోనూ నడిపారు**
2024లో జాతరలో దక్షిణ మధ్య రైల్వే పలు జన సాధరణ ప్రత్యేక రైళ్లను నడిపింది. ఖమ్మం - వరంగల్, నిజామాబాద్?-వరంగల్ వయా సికింద్రాబాద్??, సికింద్రాబాద్?-వరంగల్, కాగజ్?నగర్? - వరంగల్? మధ్య మేడారం జాతర కోసమని నడిపిన ప్రత్యేక రైళ్లు భక్తులు ఎంతగానో ఉపయోగపడ్డాయి. అంతకముందు 2016,2018,2022 జాతరల సందర్భంగా భక్తులు ఈ ప్రత్యేక రైలు సేవలు వినియోగించుకున్నారు.



## మంత్రిని కలిసిన సర్పంచ్ , ఉప సర్పంచ్

**టీ మీడియా, జనవరి 24, టేక్మాల్ ప్రతినిధి:**
మెదక్ జిల్లా టేక్మాల్ మండలం పరిధిలో కోరంపల్లి నూతన కార్యవర్గం సర్పంచ్ ఉప సర్పంచ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనసింహ ను సంగారెడ్డి తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అదేవిధంగా మంత్రి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ అభివృద్ధికి సహకరించి అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని నూతన కార్యవర్గానికి తెలపడం జరిగింది సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న వినీత్ కుమార్. ఉప సర్పంచ్ నాగరాజు. వార్డ్ నెంబర్లు కృష్ణ .కేశయ్య .పద్మ వెంకటమ్మ. సత్యమ్మ. జిల్లా ఆర్టిఏ నెంబర్ మల్లారెడ్డి. గ్రామ సీనియర్ నాయకులు విట్టల్. కృష్ణమూర్తి. పరమేశ్వర్. దుర్గేష్. భూషణం. సాయిలు యాదయ్య. కొమురయ్య గ్రామ పెద్దలు కలవడం జరిగింది.

## వీబీజీ, రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలి

**-దుద్దిళ్ల శ్రీను బాబు డిమాండ్**




**టి మీడియా, జనవరి 24,మంథని:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే పునరుద్ధరించాలని, వీబీజీ, రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం కేశవపూర్ గ్రామములో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంఎన్ ఆర్ ఈజీఏ పేరు మార్పుకు వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమములో టీపీసీసీ పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.వీబీజీ, రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. ప్రజలకు ఉపాధి హక్కును, గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులను తిరిగి కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టంగా పేర్కొన్నారు. ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్త చట్టానికి వ్యతిరేకంగా తీర్మానం చేశి, తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఎల్కతుర్తి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో, గుంటూరుపల్లి గ్రామంలో కొత్త చట్టానికి వ్యతిరేకంగా తీర్మానం చేశి తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి పరిశీలకులు, ప్రధాన కార్యదర్శి మోత్కురి ధర్మారావు, గ్రామ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి ను అధోగతి పాలు చేసింది బీఆర్ఎస్

**- ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆగ్రహం**



**టి మీడియా, జనవరి 24,గోదావరిఖని:** సింగరేణి సంస్థను అధోగతి పాలు చేసింది బీఆర్ఎస్ పార్టీ అని, కార్మికులకు జీతాలు చెల్లించలేని పరిస్థితుల్లోకి నెట్టిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014 నుండి ఎంక్వైరీ కమిషన్ వేసి సింగరేణి సంస్థను దోచుకున్నది ఎవరో తేల్చుకుందామని ఎమ్మెల్యే సవాల్ విసిరారు.భూగర్భ గనులను పాతర పెట్టి రామగుండం ఊరు మధ్యలో ఉపరితల గనులను తెరిచి ఊరిని బొందల గడ్డగా మార్చారని ఆసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అబద్దాలను ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. నియోజకవర్గానికి కొత్త విద్యుత్తు పరిశ్రమలను తీసుకువస్తే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు రేట్ల పేరుతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణి సంస్థను విస్తృత పరుస్తున్న కాంగ్రెస్ నాయకులపై చౌకబారు ఆరోపణలు చేస్తున్నారన్నారు.ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ రానున్న ఎన్నికల్లో లబ్ది పొందేందుకే డైవర్షన్ పాలిటిక్స్ ప్లే చేస్తున్నారన్నారి, తెలంగాణలో బీఆర్ఎస్ పతనం మొదలైందని, అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు పద్ధతి మార్చుకోవాలని, లేని పక్షంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగల అధ్యక్షులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉత్తమ సేవకులు వీరే

**-గణతంత్రం రోజు సన్మానం**



**టి మీడియా, జనవరి 24,బెల్లంపల్లి:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి ఏరియాలో ఉత్తమ సేవలు అందిస్తున్న 11మంది ఉద్యోగులు, కార్మికులను ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించారు. విధినిర్వహణలో సింగరేణి ప్రగతి కోసం శ్రమించిన వారిని అత్యుత్తమ సేవకులుగా ఎంపిక చేశారు. ఇందులో మందమర్రి ఏరియా నుంచి ఉత్తమ అధికారిగా కాసిపేట--01 గనిమేనేజర్ ఎం. వెంకటేష్, ఉత్తమ సింగరేణియన్ గా బత్తుల సత్యనారాయణ(హెడ్ ఓవర్ మెన్) శాంతిఖనికి గనికి చెందినచిలుముల నర్సయ్య, (కోల్ కట్టర్), మాటూరి నర్సయ్య (మైనింగ్ సర్దార్), నడెం సతీష్ కుమార్ ఎని -2, మేకల కుమారస్వామి ( కోల్ కట్టర్), లంక లక్ష్మణ్ (కోల్ కట్టర్), గొలుసు వెంకటేష్ జనరల్ అసిస్టెంట్), బడుగు సంపత్ రావు ఎని -5 (ఫిట్టర్ ), బత్తిని రామన్న (ట్రామర్), కుర్రె రమేష్ ఎని - శీఎ(ఈపీ ఆపరేటర్), దుర్గం నరేష్ ఎని - జూఎ(కన్వేర్ ఆపరేటర్) ఉన్నారు. వీరిలో ఉత్తమ అధికారి డివై మేనేజర్ వెంకటేష్, ఉత్తమ సింగరేణియన్ బత్తుల సత్యనారాయణ కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే వేడుకల్లో సీ ఎండి డి కృష్ణ భాస్కర్ చేతుల మీదుగా బహుమతి,ప్రశంస పత్రం అందుకుంటారు.

**మందమర్రిలో 10 మందికి సన్మానం.**
10 మంది ఉద్యోగులకు మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఉదయం 09.30 గంటలకు జరిగే గణతంత్ర వేడుకల్లో ఏరియ జనరల్ మేనేజర్ రాధాకృష్ణ చేతుల మీదుగా ఘనంగా సన్మాన చేసి ప్రశంసపత్రం అందచేస్తారు. ఈ సందర్భంగా మందమర్రి జీఎం రాధాకృష్ణ ఉత్తమ సేవకులుగా ఎంపికైన వారిని అభినందించారు.

## ఓటు హక్కు వినియోగించుకోవడం బాధ్యత

**- జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**




**టి మీడియా, జనవరి 24,రాజన్న సిరిసిల్ల:** ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత అని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు . మై ఇండియా .. మై ఓట్ అనే థీమ్ తో 16వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల ఉద్యోగులు భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతీ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు.అనంతరం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటర్ నమోదు, ఎథికల్ ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తామని వివరించారు. ఓటు హక్కు నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని, దీనికి ఎంతో మంది అధికారులు సేవలు అందిస్తారని పేర్కొన్నారు.

**సీనియర్, నూతన ఓటర్లకు సన్మానం**
ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ ఓటర్లు, నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువ ఓటర్లను ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ శాలువాతో సన్మానించారు. అలాగే నూతన ఎపిక్ కార్డులు అందజేసి, అభినందించారు. కార్యక్రమాల్లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి గ్యాంగ్ దాడి

- లేడీ కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలు
- కిడ్నీ తొలగించిన వైద్యులు

**టీ మీడియా, జనవరి 24, నిజామాబాద్:**
నిజామాబాద్?లో గంజాయి ముఠా చెలరేగిపోయింది. నిజామాబాద్ ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య గంజాయి ముఠా దాడిలో గాయపడడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. నిందితుల కారును ఆపే ప్రయత్నంలో తీవ్ర గాయాలపాలైన సౌమ్య ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో ఆబ్కారీ శాఖ ఉద్యోగులు ఉలిక్కిపడ్డారు. ఉన్నతాధికారుల తీరుపై మండిపడుతు కానిస్టేబుళ్లు ఆందోళన చేశారు. ఈ ఘటనకు కారకులైన ఇద్దరిని అరెస్టు చేశామని, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు అబ్కారీ అధికారులు తెలిపారు. కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి అబ్కారీశాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు.




**కిడ్నీ తొలగించిన వైద్యులు**
గంజాయి ముఠా దాడిలో నిజామాబాద్? ఎక్సైజ్ కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడడం జిల్లాలో సంచలనంగా మారింది. శుక్రవారం సాయంత్రం నిజామాబాద్ శివారులోని మాధవనగర్?లో ఎక్సైజ్ ఠాణా సీఐ స్వప్న తన సిబ్బందితో రూట్? వాచ్ చేస్తుండగా అనుమానితుల కారును ఆపే ప్రయత్నం చేశారు. వారికి అడ్డుగా రెండు కార్లు నిలుపగా కారులో వస్తున్న వ్యక్తులు కారును తొలుత ఆపినట్లే ఆపారు. తర్వాత ఎక్సైజ్ అధికారులను తప్పించే ప్రయత్నంలో ఎదురుగా ఉన్న కానిస్టేబుల్ సౌమ్యపై నుంచి తీసుకెళ్లారు. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ రోడ్డుపై పడిపోగా కడుపులో తీవ్రగాయాలయ్యాయి. అధికారులు హుటాహుటిన ఆమెను ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. శస్త్రచికిత్స చేసిన వైద్యులు గాయమైన కిడ్నీని తొలగించారు.

**ప్రభుత్వం అండగా ఉంటుంది**
ఘటన జరిగిన వెంటనే కారును చుట్టుముట్టిన పోలీసులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఒకరు మైనర్, మరో వ్యక్తి సయ్యద్ సోహెల్? నిర్మల్ జిల్లాకు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. పరారీలో ఉన్న మరో ముగ్గురు ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను కలెక్టర్ ఇలా త్రిపాఠి పరామర్శించారు. సౌమ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. వైద్యులతో మాట్లాడి కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కానిస్టేబుల్ సౌమ్య కిడ్నీలు దెబ్బతిన్నాయని వైద్యులు చెప్పినట్లు కలెక్టర్ తెలిపారు. బాధితురాలు కోలుకుంటుందనే నమ్మకం ఉందని చెప్పిన కలెక్టర్ అవసరమైతే మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తామని అన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం తప్పకుండా అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

**కానిస్టేబుళ్ల ధర్నా**
గంజాయి ముఠా దాడిలో గాయపడ్డ మహిళా కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఎక్సైజ్? కానిస్టేబుళ్లు ఆందోళన నిర్వహించారు. నిజామాబాద్?లో ఎక్సైజ్?శాఖ ఎస్?హెచ్?ఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సీఐ స్వప్న గంజాయి స్మగ్లర్లతో చేతులు కలిపి అక్రమార్జనకు పాల్పడుతున్నారని సిబ్బంది ఆరోపించారు. కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి అండగా నిలవడంతో పాటు కారకులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కానిస్టేబుల్?కు న్యాయం జరిగే వరకు కార్యాలయం ఎదుట నుంచి జరిగేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. డీసీ సోమిరెడ్డి, సూపరిటెండెంట్ మల్లారెడ్డి వచ్చి వారితో మాట్లాడి కానిస్టేబుల్ కుటుంబానికి అన్ని విధాల న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గంజాయి స్మగ్లర్ల చేతిలో కానిస్టేబుల్ గాయపడడం దురదృష్టకరమని డీసీ సోమిరెడ్డి అన్నారు. విధుల్లో భాగంగానే గంజాయి బ్యాచ్?ను పట్టుకునేందుకు వెళ్లారని, ఈ ఘటన జరిగిన తీరు పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

**గాలింపు చర్యలను ముమ్మరం**
పరారీలో ఉన్న ముగ్గురు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. మత్తు ముఠాల ఆటకట్టించే క్రమంలో ఇలాంటి ఘటన జరగడంపై సర్కార్? తీవ్రంగా పరిగణిస్తోంది.

# తగ్గుతున్న గాలి నాణ్యత

## కాలుష్య కోరల్లో విజయవాడ

**టి మీడియా, జనవరి 24, విజయవాడ :**
రోజురోజుకూ కాలుష్యం పెరిగిపోతుంది. ప్రజల జీవన విధానాల్లో మార్పులు కొన్ని పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. విజయవాడ నగరంలో వాహనాల సంఖ్య పెరగడం, ఫ్యాక్టరీలు సహా పలు కారణాల వల్ల పొగ, కలుషిత వాయువులు గాల్లో చేరుతున్నాయి. దీనికితోడు గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య మరింత తీవ్రమయ్యిందని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు.

**గాలి నాణ్యత నిధులు పథకాలకు వినియోగించిన వైఎస్సార్సీపీ**
కారణాలు ఏవైనప్పటికీ గాలి కలుషితం స్థాయిలు పెరుగడంతో విజయవాడ నగరం కాలుష్య కోరల్లో చిక్కుకుంది. తాజా గణాంకాల ప్రకారం నగరంలో కాలుష్య స్థాయి పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోందని నిపుణులు తెలుపుతున్నారు. గాలి నాణ్యత పెంచేందుకు కేంద్రం కేటాయించిన నిధులను గత వైఎస్సార్సీపీ సర్కారు పథకాలకు మళ్లించింది. దీంతో కొత్త నిధుల విడుదలకు నిబంధనలు ప్రతిబంధకంగా మారినట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు.

**ఆరేళ్లుగా ప్రమాద ఘంటికలు**
దేశ వ్యాప్తంగా ఉన్న అత్యంత కాలుష్య నగరాలునా గుర్తించిన 131లో విజయవాడ కూడా ఉంది. కొవిడ్? నేపథ్యంలో 2020-21లో పీఎం10 (పర్టిక్యులేట్? మ్యాటర్?) కాలుష్య పరిమాణం 56 పాయింట్లు నమోదైంది. 2022-23లో అత్యధికంగా 72 పాయింట్లు నమోదు కావడం ఆందోళన కలిగించింది. ఈ ఏడాది సైతం 65 పాయింట్లు ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు. ప్రమాణాల ప్రకారం పీఎం10(కాలుష్య స్థాయి) 60 పాయింట్ల వరకు ప్రభావం ఉండదు. గత ఆరేళ్లుగా నగరంలో కాలుష్య స్థాయి 56 నుంచి 72 మధ్య నమోదు కావడం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది.

**అధిక వాహనాల వల్లే**
నగరంలో బెంజ్?సర్కిల్, రామవరప్పాడు, భవానీపురం, పాలిక్లినిక్? రోడ్?, ఎంజీరోడ్డు,ఇలా 13 ప్రాంతాల్లో కాలుష్యం మోతాదు పరిమితికి మించి నమోదవుతున్నట్లు సంబంధిత అధకారులు తెలుపుతున్నారు. ఈ ప్రాంతాల్లో నిత్యం వాహనాల రద్దీ ఉంటుందని, కాలుష్యానికి కారణం అదేనని నిపుణులు వివరిస్తున్నారు.



**నిధులు మాయం**
2026 నాటికి గాల్లో పీఎం-10 కాలుష్య కారకాలను 40శాతం తగ్గించడమే లక్ష్యంగా కేంద్రం 2019లో ఎన్?సీఏపీ(నేషనల్? క్లీన్? ఎయిర్? ప్రోగ్రాం)ని ప్రారంభించింది. దాని కోసం రూ. 71.18 కోట్ల నిధులు మంజూరు చేసింది. దీంతో కాలుష్య నివారణకు పార్కులు, ఫౌంటెన్ల ఏర్పాటు, సిమెంటు రహదారుల నిర్మాణం నగరంలో పారిశుద్ధ్యం యంత్రాల కొనుగోలు చేపట్టాల్సి ఉంది. కానీ ఈ నిధులన్నీ గాల్లోనే కలిసిపోయాయి.

**75శాతం పనులు చేస్తేనే తదుపరి బిల్లులు**
2020 నుంచి 2023 మధ్య బెజవాడకు రూ.124.35 కోట్లు కేటాయించారు. ఇందులో రూ.53.17 కోట్లు మాత్రమే వినియోగించింది. మిగిలిన మొత్తాన్ని పథకాలకు దారి మళ్లించింది. నిబంధనల ప్రకారం 75 శాతం పనులు చేసి చెల్లిస్తేనే తదుపరి బిల్లులు వస్తాయి. దీంతో కూటమి సర్కారు వచ్చాక గత రెండేళ్లలో రూ.63 కోట్లు మంజూరైనా నిధులు జమ కావడం లేదు.
అవగాహన కార్యక్రమాలు దీనిపై పీసీబీ ఈఈ శ్రీనివాస్? మాట్లాడుతూ కాలుష్య నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు పెడుతున్నామని తెలిపారు. ప్రజలు సైతం విద్యుత్తు వాహనాలు వాడితే పర్యావరణ పరిరక్షణలో భాగమైనవారవుతారని అన్నారు. వాహనాల కండిషన్? సవ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు. కొంతకాలం కిందట తిరుపతి ఐఐటీ బృందం చేసిన అధ్యయనంలో వాహనాల ద్వారా 33.1శాతం, నిర్మాణ రంగం, రహదారుల నుంచి 24శాతం కాలుష్యం ఉత్పత్తి అవుతోంది. పరిశ్రమల వల్ల దాదాపు 10శాతం కాలుష్యమవుతున్నట్లు తేలింది.

# రాజకీయాలకు పునాది యూత్ కాంగ్రెస్

**శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**టి మీడియా, జనవరి 24,వనపర్తి,:** యూత్ కాంగ్రెస్ నుంచి మొదలైన రాజకీయాలు చాలా పటిష్టంగా ఉంటాయని రాజకీయాలకు యూత్ కాంగ్రెస్ పునాది లాంటిదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి పట్టణంలోని ఎం వై ఎస్ ఫంక్షన్ హాల్ లో వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా యూత్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువకులు అనుకుంటే దేనినైనా సాధించగలరని వనపర్తి జిల్లా పరిధిలోని యూత్ కాంగ్రెస్ లో ఉన్న ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని వారన్నారు.




అవినీతిమయమైన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారాలు చేస్తుందని అలాంటి వాటిని యూత్ కాంగ్రెస్ యువకులు ఎప్పటికప్పుడు ఖండిస్తూ సోషల్ మీడియాలో చురుగ్గా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ గారిని చేసేంతవరకు నిర్విరామంగా కృషి చేయాలని అందులో యువతనే ప్రధాన పాత్ర పోషించాలని ఎమ్మెల్యే యువకులకు సూచించారు.ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో 40 మందికి పైగా సర్పంచులు యువకులేనని కాంగ్రెస్ పార్టీ యువకులకు అంత ప్రాధాన్యత ఇస్తుందని గమనించాలని వారు పేర్కొన్నారు.

వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువకులు నెలకు మారు యూత్ సమావేశాలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రత్యక్ష రాజకీయాలపై ఆసక్తి ఉన్న యువకులకు సర్వేల ఆధారంగా అవకాశం ఇవ్వబడుతుందని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో రైతు కూలీలతో మమేకమైపోయి గ్రామాల్లోని సమస్యలను తెలుసుకొని తీర్చడంపై దృష్టి సారించాలన్నారు. జిల్లాల పునర్విభజన పై అవగాహన లేని కొందరు బి ఆర్ ఎస్ నాయకులు జిల్లాల రద్దు అంటూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని అలాంటి వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే సూచించారు.

**మరిన్ని కనుగొనండి**

బేద అభిప్రాయాలు ఎన్ని ఉన్నా అందరూ కలిసి పనిచేసే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. విత్ ఐవైసీ యాప్ ను ఉపయోగించి మనం చేసే కార్యక్రమాలను నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జి సయ్యద్ ఖలీద్ గారు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మాజీద్ , వనపర్తి జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య , శివాంత్ రెడ్డి, సుకన్య, నియోజకవర్గంలోని ఆయా మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.